140 కోట్ల మంది ఆత్మగౌరవంతో ఆటలా?
యుద్ధ వాతావరణం సృష్టించి, మధ్యలో కాడి వదిలేస్తారా?
మోదీ సర్కార్‌పై భోజ్‌పురి సింగర్ నేహాసింగ్ విమర్శలు
› 3



మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA



బాధ్యత నుంచి ప్రధాని మోదీ తప్పించుకోలేరు
జాతిని ఉద్దేశించి మాట్లాడటం పార్లమెంట్ సమావేశాలకు ప్రత్యామ్నాయం కాదు
ప్రముఖ జర్నలిస్టు రాజు పార్లేకర్ మండిపాటు
› 3

మంగళవారం TUESDAY 13.5.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 318 ‖ వెల (Price) రూ.6.50 | పాడ్యమి

మంగళవారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనురాధ. వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు. రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు. అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

## ఈ మారణకాండకు ప్రతీకారమేది?



ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. భార్యల కండ్లముందే భర్తలను హతమార్చారు. బిడ్డల కండ్లముందే తండ్రులు ప్రాణాలు విడిచారు. ముష్కరుల కర్కషత్వం చూసి దేశం మొత్తం నివ్వెరపోయింది. ఆడబిడ్డల నుదుటి సిందూరాన్ని తుడిచేసిన ఉగ్రవాదులను శిక్షించి న్యాయం చేస్తామని మోదీ ప్రభుత్వం చెప్పింది. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించి, అర్ధాంతరంగా ఆపేసింది. కనీసం ఆ నలుగురు ఉగ్రవాదులను కూడా మట్టుబెట్టలేదు. మరి ఆ ఆడబిడ్డల కన్నీళ్లకు ప్రతీకారం తీర్చుకున్నదెక్కడ?

## ఈ ప్రాణ త్యాగాల ఫలితమెక్కడ?



ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఐదుగురు జవాన్లు వీరమరణం పొందినట్టు సైన్యం అధికారికంగా ప్రకటించింది. పాక్ సైన్యం జరిపిన దాడుల్లో అమాయక పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయారు. పాక్ కాళ్ల బేరానికి వచ్చిందని, కాల్పుల విరమణకు ప్రతిపాదించిందని గొప్పలు చెప్పకున్నా.. జవాన్ల మరణాలు ఆగలేదు. పాకిస్థాన్ జరిపిన దాడుల్లో మరో ఇద్దరు జవాన్లు మరణించినట్టు సోమవారం వార్తలు వచ్చాయి. మరి దేశ రక్షణలో భాగంగా, ప్రజల ప్రాణాలు కాపాడేందుకు వీరోచితంగా పోరాడి అసువులుబాసిన జవాన్ల త్యాగాలకు మోదీ ప్రభుత్వం ఇచ్చిన ఫలితం ఎక్కడ?

## దాడులు ఆగిందెప్పుడు?




ప్రధాని మోదీ ప్రసంగించి గంట కూడా గడవక ముందే పంజాబ్‌లోని జలంధర్‌లో పాక్ డ్రోన్ ప్రత్యక్షమైంది. దాన్ని కూల్చివేసినట్టు జలంధర్ డిప్యూటీ కమిషనర్ ప్రకటించారు. అమృత్‌సర్‌లో బ్లాక్ అవుట్ ప్రకటించడంతో అక్కడ దిగాల్సిన ఇండిగో (6ఇ2045) విమానాన్ని అత్యవసరంగా తిరిగి ఢిల్లీకే మళ్లించారు. మరోవైపు జమ్ము కశ్మీర్‌లోని సాంబా సెక్టార్‌లో కూడా పాక్ ఆర్మీ డ్రోన్లు ఎగిరాయి. ఇండియాటుడే టీవీ వీటిని లైవ్‌లో చూపించింది. డ్రోన్ల భయానికి జమ్ము రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో లైట్లను ఆపేశారు. శ్రీనగర్ ఎయిర్‌పోర్టులో బ్లాక్ అవుట్ ప్రకటించారు. మంగళవారం జమ్ము, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌కు వెళ్లాల్సిన విమానాలను రద్దు చేస్తున్నట్టు ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రకటించింది.

# మోదీ.. ఫైర్ కాదు; సీజ్ ఫైర్!

**ప్రధాని మోదీ చెప్పింది ఒకటి.. ప్రపంచం చూస్తున్నది మరొకటి! కేంద్రం వాదిస్తున్నది ఒకటి బయట కనిపిస్తున్నది మరొకటి! కాల్పుల విరమణ నిర్ణయం జాతిని ఎంత నిరాశపరిచిందో ఆయన చేసిన ప్రసంగం అంతకంటే ఎక్కువ నిరాశ పరిచింది.**

ప్రత్యర్థి పాక్‌ని కాళ్లబేరానికి రప్పించామని మోదీ చెప్పిండు.. కానీ తామే గెలిచామని పాక్ ముందే ప్రకటించుకున్నది.

ఉగ్ర మూకలను తుదముట్టించామని మోదీ చెప్పిండు.. కానీ వాళ్లిప్పటికీ పాక్‌లో బహిరంగంగా తిరుగుతూనే ఉన్నరు.

పాక్ కాళ్ల బేరానికి వచ్చిందని మోదీ చెప్పిండు. కానీ దాయాది ఇప్పటికీ తలెగరేస్తూనే ఉన్నది. టెర్రరిస్టులను గడగడలాడించామని మోదీ చెప్పిండు. కానీ మసూద్ అజర్, హఫీజ్ సయీద్ ఇంకా సవాలు విసురుతూనే ఉన్నరు.

పహల్గాంలో చెదిరిపోయిన సిందూరాలకు ప్రతీకారం తీర్చుకున్నమని మోదీ చెప్పిండు. కానీ, నవజంటలను కాల్చిచంపిన ముష్కరులు ఇంకా చేతికి చిక్కనేలేదు.

పాక్ హద్దుమీరితే సహించేది లేదని మోదీ అన్నడు. కానీ, ఆయన ప్రసంగం ముగిసిన కొద్దిగంటలకే కశ్మీర్‌లోని సాంబాలో మళ్లీ పాక్ డ్రోన్లు ఎగురుతూ కనిపించాయి.

పాక్‌తో చర్చలంటే ఉగ్రవాదంపైనే అని మోదీ అన్నడు. కానీ, ఉగ్రవాదానికి మద్దతు ఆపుతున్నట్టు పాక్ ఇప్పటికీ ప్రకటించలేదు. ఆ దేశ ఆర్మీ జనరళ్లు ఉగ్రవాదుల అంత్యక్రియలకే హాజరై జాతీయ జెండాలు కప్పి శాల్యూట్ చేస్తున్నరు.

పాకిస్థాన్‌తో జరిగిన గత నాలుగు యుద్ధాల్లో భారత్ పైచేయిని, పాక్ ఓటమిని ప్రపంచం కళ్లారా చూసింది. కానీ ఇప్పుడు మాత్రం మోదీ చెప్తేనే వినాల్సిన పరిస్థితి తలెత్తింది.

పాకిస్థాన్ కోలుకోలేని దెబ్బతినడం వల్లే లొంగిపోయిందని మోదీ అంటున్నా రాయబారం చేసిన ట్రంప్ నోట ఆ మాటే రావడం లేదు.

నాడు తనను బెదిరించిన అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నోటితోనే ఇందిరాగాంధీ 'ఆసియాలో భారత్ ప్రధాన శక్తి' అని అనిపించగలిగింది. కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌ను బెదిరించి కాల్పుల విరమణకు ఒప్పించామని భారత్, పాక్‌లకు కామన్ సెన్స్ ఉందని బహిరంగంగా ఒకే గాటన కట్టిపడేసే పరిస్థితి వచ్చింది నేడు.

గతంలో కుదుర్చుకున్న ఏ ఒప్పందాన్నీ పాకిస్థాన్ గౌరవించలేదు. ఉగ్రవాదానికి మద్దతు ఆపలేదు. అయినా ఎటువంటి షరతులూ విధించకుండా కేవలం డిమాండ్లు పెట్టి పాక్‌ను కట్టడి చేస్తున్నట్టు కేంద్రం ప్రకటించింది.

పాక్ కాలు దువ్వుతూనే ఉన్నది. అయినా కాల్పుల విరమణ ఎందుకొచ్చింది? ప్రత్యర్థి కవ్విస్తూనే ఉన్నడు. మరి మోదీ సర్కారు కాడి ఎందుకు పారేసింది? ప్రశ్నలు అనేకం!.. కారణాలు గోప్యం!.. రెండురోజులైనా అంతా అస్పష్టం!!

**ముక్తాయింపు:**


**శనివారం** భారత్ కాల్పుల విరమణ ప్రకటించడానికి అరగంట ముందే ట్రంప్ తెరమీదికి వచ్చి భారత్ - పాక్‌ల కాల్పుల విరమణను తానే ప్రకటించారు.

**సోమవారం** ఆపరేషన్ సిందూర్‌పై ప్రధాని మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించడానికి రెండుగంటల ముందే మన గురించి ట్రంప్ ప్రపంచాన్ని ఉద్దేశించి సందేశం ఇచ్చిండు.

**ఎట్లయిపోయింది భారత్ పరిస్థితి!**

## నాడు నేడు

## అణు బెదిరింపులకు భారత్ భయపడదు



కత్తి మొన చూపించో, అణుబాంబుతో భయపెట్టో ఎవరైనా మన శిరస్సు వంచాలని చూస్తే.. మనల్ని అణచివేయాలని చూస్తే ఈ దేశం లొంగేది కాదు. ఒక ప్రభుత్వంగా మన కర్తవ్యం మారణాయుధాలకు ఆయుధాలతోనే సమాధానమివ్వడం!

- లాల్ బహదూర్ శాస్త్రి, మాజీ ప్రధాని


## యుద్ధాల యుగం కాదు ఇది

### ఉగ్రవాదానికి కూడా కాలం కాదు

- సిందూర్‌తో ఉగ్రవాదులను శిక్షించాం
- పాక్ వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేశాం
- మన ఆయుధాల శక్తి ప్రపంచానికి తెలిసింది
- ఉగ్రవాదం, పీవోకేపైనే పాక్‌తో చర్చలు
- ఉగ్ర స్థావరాలను పాక్ కూల్చేసుకోవాలి
- లేకుంటే ఆ దేశం బతకడం కష్టం › 3
- జాతినుద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం




## అమెరికా మా బాస్ కాదు



'అమెరికాను భారత్ ఓ మిత్రుడిగా చూస్తుందే తప్ప యజమానిగా కాదు. తన భవితవ్యాన్ని రాసుకోగల సామర్థ్యం భారత్‌కు ఉన్నది. పరిస్థితులను బట్టి ఎవరితో ఎలా వ్యవహరించుకోవాలో మాకు తెలుసు'

-1971 యుద్ధ సమయంలో నాటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌తో భారత ప్రధాని ఇందిరాగాంధీ



వాణిజ్యం ఆపేస్తమని భారత్-పాక్‌పై ఒత్తిడి తెచ్చిన

## అణుయుద్ధం రాకుండా నేనే ఆపించా: ట్రంప్

› 2

## సైన్యం విజయం కేంద్రం విఫలం


- త్రివిధ దళాల దాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి
- భారత్ పైచేయిలో ఉన్నప్పుడే కాల్పుల విరమణ
- తామే గెలిచామంటూ పాక్ ప్రధాని సంబురాలు
- 48 గంటలపాటు మోదీ ప్రభుత్వం మౌనం
- అమెరికా జోక్యాన్ని వద్దనలేని నిస్సహాయత
- కాల్పుల విరమణ షరతులపైనా గప్‌చుప్
- అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిన 'ఎందుకు?'
- మోదీ ప్రభుత్వంపై విశ్లేషకుల విమర్శలు

**ఎవరిది విజయం.. ఎవరిది అపజయం. కాల్పుల విరమణ ప్రకటన తర్వాత పాక్ ప్రధాని బయటకి వచ్చి మాదే విజయమని బహిరంగంగా ఎందుకు ప్రకటించగలిగాడు? మన ప్రధాని మాట్లాడటానికి 48 గంటల సమయం ఎందుకు పట్టింది? కాల్పుల విరమణ తర్వాత అక్కడి సైన్యం ఎందుకు సంబురాలు చేసుకున్నది? భారత దేశం ఎందుకు విస్మయంలో మునిగిపోయింది? అమెరికాకు, యూఏఈకి, చైనాకు పాక్ ప్రధాని ఎందుకు కృతజ్ఞతలు చెప్పకున్నాడు?.. మనం మాత్రం కాల్పుల విరమణకు కారణమెవరో ఎందుకు చెప్పలేకపోతున్నాం?**

హైదరాబాద్, మే 12 (నమస్తే తెలంగాణ): తమ మధ్యవర్తిత్వం ఫలితంగానే కాల్పుల విరమణ సాధ్యమైందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ (మూడో పక్షం) ఘనంగా, బహిరంగంగా ప్రకటించుకుంటుంటే.. మూడో పక్షం జోక్యాన్ని అనుమతించబోమని మనమెందుకు బయటికి చెప్పలేకపోతున్నాం? కేవలం గుసగుసలకే ఎందుకు పరిమితం అయ్యాం? అసలేం జరిగింది..? ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? ఇప్పుడు దేశవ్యాప్తంగా › 2వ పేజీలో

## కాల్పుల విరమణను చరిత్ర క్షమించదు


- 3 రోజుల విఫల కథగా 'ఆపరేషన్ సిందూర్'
- లాజిక్ లేని ముగింపుతో మోదీ తప్పిదం
- విజయం అంచుల్లో ఓటమి ఒప్పుకుంటున్నం
- గతం నుంచి పాఠాలు నేర్వక.. అవే తప్పులా?
- పాక్‌పై పైచేయి సాధించాక విరమణ దేనికోసం?
- ఎందుకు ఒప్పుకున్నారో కేంద్రం చెప్పాల్సిందే!
- జియో స్ట్రాటజిస్ట్ బ్రహ్మ చెల్లానీ సూటి ప్రశ్నలు
- నమస్తే తెలంగాణతో సంభాషణ



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 12 (నమస్తే తెలంగాణ): గెలుపు అంచుల్లోకి వెళ్లిన భారత్.. పాకిస్థాన్‌తో అనూహ్యంగా కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవడంపై దేశవ్యాప్తంగా తీవ్రమైన చర్చ కొనసాగుతున్నది. ఈ పరిణామంపై ప్రముఖ జియో స్ట్రాటజిస్ట్, రచయిత బ్రహ్మ చెల్లానీ కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. అమెరికా ఒత్తిడితో మోదీ ప్రభుత్వం ఎందుకు కాల్పుల విరమణకు ఒప్పుకోవాల్సి వచ్చిందో చెప్పాలని నిలదీశారు. 26 మంది పహల్గాం బాధితులకు న్యాయం పేరిట తీసుకొచ్చిన 'ఆపరేషన్ సిందూర్'ను మోదీ ప్రభుత్వం ఓ మూడు రోజుల విఫల కథగా మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొన్న ఈ కాల్పుల విరమణ నిర్ణయాన్ని చరిత్ర ఎన్నటికీ క్షమించబోదని మండిపడ్డారు. విజయం అంచుల వరకు వెళ్లి.. ఓటమిని ఒప్పుకోవడం భారత్‌కు ఓ అలవాటుగా మారిందని › 3వ పేజీలో

> "అమెరికా ఒత్తిడికి తలొగ్గి మోదీ ప్రభుత్వం ఈ విరమణ ప్రకటన చేసినట్టు అర్థమవుతున్నది. ఎన్డీయే సర్కారు అలా ఎందుకు చేసింది? అమెరికా ఒత్తిడికి తలొగ్గి విరమణ ప్రకటన ఎలా చేస్తారు?"



## ట్రంప్ పేరు చెప్పలేదేం?

అమెరికా జోక్యం నిజమా? అబద్ధమా?
కాల్పుల విరమణపై వివరణ ఏదీ? › 4
ప్రధాని మోదీని నిలదీసిన కపిల్ సిబల్




## ట్రంప్‌కు అమ్ముడుపోయారా?

సార్వభౌమాధికారంపై మోదీ సర్కారు రాజీ
మధ్యవర్తిత్వం చేసే హక్కు ఆయనకెవరిచ్చారు?
మోదీ సర్కారుపై మండిపడ్డ శివసేన › 3




## మూడోదేశం జోక్యం నిజమేనా?

అదే జరిగితే సిమ్లా ఒప్పందాన్ని ఉల్లంఘించినట్టే
అమెరికా మధ్యవర్తిత్వంపై కేంద్రం వివరణ ఇవ్వాలి › 4
మోదీ సర్కారును డిమాండ్ చేసిన కాంగ్రెస్



## విద్యావంతుడే పాలకుడు కావాలి

పాలనాపరంగా భారత్ అత్యంత సంక్లిష్ట దేశం
వారు మాత్రమే సొంతంగా చర్చించగలరు,
స్వయంగా నిర్ణయాలు కూడా తీసుకోగలరు › 3
మోదీపై సుబ్రమణ్యస్వామి పరోక్ష విమర్శలు




## ముగ్గురు రైతుల ఆత్మహత్య

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 496**

భారంగా మారిన పెట్టుబడి అప్పులు
వాటిని తీర్చేమార్గం లేక తీవ్రమనస్తాపం › 7
మానుకోట, జనగామ, నిర్మల్ జిల్లాల్లో విషాదం



బానోత్ హచ్యా, రాజు, జాదవ్ వినోద్

## వడ్ల కుప్ప పైనే రాలిన రైతన్న

కొనుగోలు కేంద్రంలో పడిగాపులు పడుతూ
వడదెబ్బతో గిరిజన రైతు కిషన్ మృతి › 7
ఎక్స్‌గ్రేషియాకు పలు సంఘాల డిమాండ్
అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు
ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే: కేటీఆర్



## నిధుల కోసం నయా ప్లాన్!

టీజీఐఐసీ గుట్టుగా పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్పు
గత నెల 15నే ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
టీజీఐఐసీ ఆధీనంలో 1.20 లక్షల ఎకరాల భూములు
కార్పొరేషన్ ఆస్తుల ఆధారంగా స్టాక్ ఎక్స్చేంజ్ ద్వారా
బాండ్లు జారీచేసి నిధులు సమీకరించేలా సన్నాహాలు › 8
కొత్త పరిశ్రమలకు భూ కేటాయింపులు ఇక అసాధ్యం